# యోబు 9వ అధ్యాయము

1 అప్పుడు యోబు ఈలాగున ప్రత్యుత్తరమిచ్చెను 2వాస్తవమే, ఆ సంగతి అంతేయని నేనెరుగుదును.
నరుడు దేవుని దృష్టికి ఎట్లు నిర్దోషియగును?
3 వాడు ఆయనతో వ్యాజ్యెమాడ గోరినయెడల వేయి ప్రశ్నలలో ఒక్కదానికైనను వాడు ఆయనకు ఉత్తరమియ్యలేడు.
4 ఆయన మహా వివేకి, అధిక బలసంపన్నుడు ఆయనతో పోరాడ తెగించి హాని నొందనివాడెవడు?
5 వాటికి తెలియకుండ పర్వతములను తీసివేయువాడు ఆయనే ఉగ్రత కలిగి వాటిని బోర్లదోయువాడు ఆయనే
6 భూమిని దాని స్థలములో నుండి కదలించువాడు ఆయనే దాని స్తంభములు అదరచేయువాడు ఆయనే
7 ఉదయింపవద్దని ఆయన సూర్యునికి ఆజ్ఞాపింపగా అతడు ఉదయింపడు ఆయన నక్షత్రములను మరుగుపరుచును
8 ఆయన ఒక్కడే ఆకాశమండలమును విశాలపరచువాడు సముద్రతరంగములమీద ఆయన నడుచుచున్నాడు.
9 ఆయన స్వాతి మృగశీర్షము కృత్తిక అనువాటిని దక్షిణ నక్షత్రరాసులను చేసినవాడు.
10 ఎవడును తెలిసికొనలేని మహత్తయిన కార్యములను లెక్కలేనన్ని అద్భుతక్రియలను ఆయన చేయుచున్నాడు.
11 ఇదిగో ఆయన నా సమీపమున గడిచిపోవుచున్నాడు గాని నేనాయను కనుగొనలేను
నా చేరువను పోవుచున్నాడు గాని ఆయన నాకు కనబడడు.
12 ఆయన పట్టుకొనిపోగా ఆయనను అడ్డగింపగలవాడెవడు? – నీవేమి చేయుచున్నావని ఆయనను అడుగతగినవాడెవడు?
13 దేవుని కోపము చల్లారదు రాహాబు సహాయులు ఆయనకు లోబడుదురు.
14 కావున ఆయనకు ప్రత్యుత్తరమిచ్చుటకు నేనెంతటివాడును? ఆయనతో వాదించుచు సరియైన మాటలు పలుకుటకు నేనేపాటివాడను?
15 నేను నిర్దోషినైయుండినను ఆయనకు ప్రత్యుత్తరము చెప్పజాలను న్యాయకర్తయని నేనాయనను బతిమాలుకొనదగును.
16 నేను మొఱ్ఱపెట్టినప్పుడు ఆయన నాకుత్తరమిచ్చినను ఆయన నా మాట ఆలకించెనని నేను నమ్మజాలను.
17 ఆయన ఆలకింపక పెనుగాలిచేత నన్ను నలుగగొట్టుచున్నాడు నిర్హేతుకముగా నా గాయములను విస్తరింపజేయుచున్నాడు
18 ఆయన నన్ను ఊపిరి తీయనియ్యడు చేదైనవాటిని నాకు తినిపించును.

19 బలవంతుల శక్తినిగూర్చి వాదము కలుగగా -నేనేయున్నానని ఆయన యనును న్యాయవిధినిగూర్చి
వాదము కలుగగా- ప్రతివాదిగా నుండ తెగించువాడెవడని ఆయన యనును?
20 నా వ్యాజ్యెము న్యాయమైనను నా మాటలు నా మీద నేరము మోపును నేను యథార్థవంతుడనైనను
దోషియని ఆయన నన్ను నిరూపించును.
21 నేను యథార్థవంతుడనైనను నాయందు నాకిష్టములేదు నేను నా ప్రాణము తృణీకరించుచున్నాను.
22 ఏమి చేసినను ఒక్కటే. కావున - యథార్థవంతులనేమి దుష్టులనేమి బేధము లేకుండ ఆయన అందరిని
నశింపజేయుచున్నాడని నేను వాదించుచున్నాను.
23 సమూలధ్వంసము ఆకస్మికముగా కలిగి నాశనము చేయగా నిర్దోషుల ఆపదను చూచి ఆయన హాస్యము
చేయును.
24 భూమి దుష్టులచేతికి అప్పగింపబడియున్నది వారి న్యాయాధిపతులు మంచిచెడ్డలు గుర్తింపలేకుండ ఆయన
చేయును.ఆయన గాక ఇవి అన్నియు జరిగించువాడు మరి ఎవడును?
25 పరుగుమీద పోవువానికంటె నా దినములు త్వరగా గతించుచున్నవి. క్షేమము లేకయే అవి
గతించిపోవుచున్నవి.
26 రెల్లుపడవలు దాటిపోవునట్లు అవి జరిగిపోవును ఎరమీదికి విసురున దిగు పక్షిరాజువలె అవి
త్వరపడిపోవును.
27 - నా శ్రమను మరిచిపోయెదననియుదుఃఖముఖుడనై యుండుట మాని సంతోషముగా
నుండెదననియు నేను అనుకొంటినా?
28 నా సమస్త బాధలకు భయపడి వణకుచున్నాను నీవు నన్ను నిర్దోషినిగా ఎంచవను సంగతి నేను
నిశ్చయముగా ఎరిగియున్నాను
29 నన్ను దోషినిగా ఎంచవలసి వచ్చెను గదా కాబట్టి నాకు ఈ వ్యర్థప్రయాసమేల?
30 నేను హిమముతో నన్ను కడుగుకొనినను. సబ్బుతో నా చేతులు కడుగుకొనినను
31 నీవు నన్ను గోతిలో ముంచెదవు. అప్పుడు నేను నా స్వంతవస్త్రములకై అసహ్యుడనగుదును.
32 ఆయన నావలె నరుడు కాడు నేను ఆయనతో వ్యాజ్యెమాడజాలను
మేము కలిసి న్యాయవిమర్శకు పోలేము
33 మా యిద్దరిమీద చెయ్యి ఉంచదగిన మధ్యవర్తి మాకు లేదు.
34 ఆయన తన దండమును నామీదనుండి తీసివేయవలెను. నేను భ్రమసిపోకుండ ఆయన తన భయంకర
మహాత్మ్యమును నాకు కనుపరచకుండవలెను.
35 అప్పుడు ఆయనకు భయపడక నేను మాటలాడెదను, ఏలయనగా నేను అట్టివాడనూననుకొనుచున్నాను.

# Job 9

1Then Job answered and said,

2I know it is so of a truth: but how should man be just with God?

3If he will contend with him, he cannot answer him one of a thousand.

4He is wise in heart, and mighty in strength: who hath hardened himself against him, and hath prospered?

5Which removeth the mountains, and they know not: which overturneth them in his anger.

6Which shaketh the earth out of her place, and the pillars thereof tremble.

7Which commandeth the sun, and it riseth not; and sealeth up the stars.

8Which alone spreadeth out the heavens, and treadeth upon the waves of the sea.

9Which maketh Arcturus, Orion, and Pleiades, and the chambers of the south.

10Which doeth great things past finding out; yea, and wonders without number.

11Lo, he goeth by me, and I see him not: he passeth on also, but I perceive him not.

12Behold, he taketh away, who can hinder him? who will say unto him, What doest thou?

13If God will not withdraw his anger, the proud helpers do stoop under him.

14How much less shall I answer him, and choose out my words to reason with him?

15Whom, though I were righteous, yet would I not answer, but I would make supplication to my judge.

16If I had called, and he had answered me; yet would I not believe that he had hearkened unto my voice.

17For he breaketh me with a tempest, and multiplieth my wounds without cause.

18He will not suffer me to take my breath, but filleth me with bitterness.

19If I speak of strength, lo, he is strong: and if of judgment, who shall set me a time to plead?

20If I justify myself, mine own mouth shall condemn me: if I say, I am perfect, it shall also prove me perverse.

21Though I were perfect, yet would I not know my soul: I would despise my life.

[22]This is one thing, therefore I said it, He destroyeth the perfect and the wicked.

[23]If the scourge slay suddenly, he will laugh at the trial of the innocent.

[24]The earth is given into the hand of the wicked: he covereth the faces of the judges thereof; if not,
where, and who is he?

[25]Now my days are swifter than a post: they flee away, they see no good.

[26]They are passed away as the swift ships: as the eagle that hasteth to the prey.

[27]If I say, I will forget my complaint, I will leave off my heaviness, and comfort myself:

[28]I am afraid of all my sorrows, I know that thou wilt not hold me innocent.

[29]If I be wicked, why then labour I in vain?

[30]If I wash myself with snow water, and make my hands never so clean;

[31]Yet shalt thou plunge me in the ditch, and mine own clothes shall abhor me.

[32]For he is not a man, as I am, that I should answer him, and we should come together in judgment.

[33]Neither is there any daysman betwixt us, that might lay his hand upon us both.

[34]Let him take his rod away from me, and let not his fear terrify me:

[35]Then would I speak, and not fear him; but it is not so with me